విడిపత్రిక అణ్ణర.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 25-1-1944 No. 249



యుద్ధ పర్యంతమూ ప్రతిష్టంభన వుంటుంది

సర్ రామస్వామి మొదలియార్ అభిప్రాయం

కౌన్పూరు, జనవరి 23:

భారతప్రభుత్వ సభ్యుడు మెంబరు సర్ ఎ. రామస్వామి మొదల్యారు కె. కె. ఇండస్ట్రీస్ వార్షిక ఆటల పోటీలలో గెల్చిన వారికి బహుమతులిస్తూ ఇల్లాడిప్పారు. యుద్ధయత్నాల్లో కార్మికులు బాగా తోడ్పడినారు. కార్మికుని జీవనం పుల్లమ స్థాయిలోకి రాగలదు. దేశంలోని రాజకీయ ప్రతిష్టంభనను తొలగించాలని మీరుకోరారు. దేశంలో రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిష్టంభన అమలులో వుంది. ఏ పార్టీకి సంబంధించని పెద్దలు, కలసి పృథాకాల యాపన చెయ్యకుండా సత్యమైన పరిష్కారాలనుగూర్చి ఆలోచించాలి. త్వరలో జాతీయప్రభుత్వం నెలకొనే ఆశలేమీ నాకు కనిపించడంలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులుమాత్రమే యుద్ధానంతరంవరకూ ప్రస్తుత పరిపాలనావర్గమే పనిచేసే ట్లుంది.

ముందు మంచిరోజులున్నవి

కౌన్పూరులోవుండే దక్షిణాదివారు సర్ రామస్వామిగారు కౌన్పూరువచ్చిన సందర్భంలో విందుచేశారు. కర్నూల్ జి. ఎన్. నాయుడుగారుగూడా వచ్చారు. సర్ రామస్వామిగారు తమకుచేసిన సన్మానానికి ఇల్లా సమాధానంచెప్పారు:— యువకులైన వారు ఏవైన ఆదర్శాలుగాని, నిర్ణయాలుగాని చేసుకొనే ముందర నిదానంగా ఆలోచించుకోవాలి. సాంకేతిక ప్రక్రియలను చాలమందిని వుత్పత్తిచేసి దేశాన్నిరాష్ట్రం చాలా వాసిగాంచింది. అందువల్ల మనవాళ్లు చాలా తెంపు, సాహసం గల వాళ్లనీ ఎల్లాంటి సమస్యలైనా జయప్రదంగా పరిష్కరించ గలరనీ తేలింది. నిన్నవారంతా సోదరభావంగా ఎంచుకోవాలి. పాశ్చాత్య దేశాలలోవున్న భారతీయులు బాగా కలసిమెలసి వుంటారు. 12 సార్లు అక్కడకు పోయి రావటంలో నాకీసంగతి బాగా తెలిసింది. ఆవిధంగానే మీరు కలసి వ్యవహరించటం నేర్చుకుంటే మతవిభేదాలు కులతత్వాలు రూపుమాసి దేశానికి మేలు చేకూరుతుంది. భారతదేశానికి ముందు మంచిరోజులున్నాయి. నిశ్చిత మనస్కులైన యువకులకు మంచి అవకాశాలుగూడా వున్నాయి. నిష్పృహకు తావివ్వక భారతదేశ సమస్యలను పరిష్కరించటానికి మీరు దీక్షతో ప్రయత్నించాలి.

భావికాలపు నాయకుడు పండిట్ జవహర్‌లాల్

భారతీయుల గురించి అమెరికా తెలుసుకోవాలి

అమెరికన్ రచయిత అభిప్రాయాలు

న్యూయార్కు, జనవరి 23:

నేషనల్ బ్రాడ్‌కాస్టింగు కంపెనీవారి భారత స్వాతంత్ర్యోద్యమ కార్యక్రమములో పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి జీవితమును నాటకరూపమున దేశమంతటికి బ్రాడ్‌కాస్టుచేయుచు 'ఆసియా' మాగజీను సంపాదకుడును, పండిత నెహ్రూ గ్రంథ ప్రచురణకర్తలను జాన్ డేంపెసి అధ్యక్షుడును అగు కిర్టు వాల్టుగారిట్లు చెప్పిరి:—

జపానుపై జరుగనున్న విజృంభణమునకు భారతదేశము కేంద్రమై యుండుటచేత అమెరికావారు భారతదేశమునివారణకార్యములకు తోడ్పడవలసియున్నది. భారతదేశ ప్రజలను గూర్చియు, నాయకులను గూర్చియు ఇప్పటికంటె చాల యెక్కువగా తెలిసికొనవలసియున్నది. పండిత నెహ్రూ నిమయమై ఎక్కువగా తెలిసికొనవలసి వున్నది. కారణమేమనగా, ఆయన ప్రస్తుత ప్రపంచ మహాపురుషులలో నొక్కడు. యుద్ధ ప్రపంచపాటుకరంగమున ఆయన ముఖ్య పాత్రధారి. కావలసియున్నాడు. నెహ్రూగారు భవిష్యత్‌యుగపురుషులలో నొకడుగా నుండెగలడు. ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞానములు రెండును సమేళనమై ఆయనలో మూర్తీభవించినవి. ప్రపంచములో భద్రత యేర్పడవలెనన్న ఆయన వంటి ప్రాచ్యపాశ్చాత్య విజ్ఞానకోవిదులను నాయకులు నూర్లకొలదియు, పూరులు లక్షలకొలదియు అవసరము. నెహ్రూగారు కేవలము భారతస్వాతంత్ర్యమునుగూర్చి మాత్రమే ఆలోచించువాడుకాడు. ప్రపంచమునందలి విభిన్నదేశములు ఒండొంటితైనా నాధారపడవలెనని కోరువాడు. ప్రపంచమునందలి గొప్ప ప్రజాస్వామ్య ప్రభుత్వవాదులలో నెహ్రూగారొకరు.'

భారతదేశానికి యుద్ధమంత్రివర్గము

ఎడ్వర్డు థాంప్సన్

జనవరి 23:

బర్మింగుహాము. లండనులోని ఇండియా లీగు కార్నీలువారిచే భారతవార ఉత్సవము జరుపబడినది. ఆ సందర్భములో ఎడ్వర్డు థాంప్సన్ లాగ్గు ఫారింగ్‌టన్ మొదలైన వారు మాట్లాడిరి. (నిన్నటి ఆంధ్రపత్రికలో వారి ఉపన్యాసభాగములు ప్రకటింపబడినవి.)

ఎడ్వర్డు థాంప్సన్‌గారు తమ ఉపన్యాసమునందు ఈ విధముగ చెప్పిరి. "భారతసమస్య, మనసైతికశక్తిని శిక్షింపదగినది. మనవలెనే ఆత్మార్పణచేయుటకు సిద్ధపడుచున్న పవిత్రకార్యమును బ్రిటను నిర్వహించుచున్నదానికి కళంకము ఏర్పడుచున్నది. ప్రపంచంలో ఎక్కడైనా కూడా బ్రిటిషు నాకాదళమంటేనూ, బ్రిటిషు న్యాయపద్ధతి అంటేను మర్యాదతో కీర్తించేవారు. కాని భారతదేశంలో న్యాయాన్ని మనం లక్ష్యపెట్టేమా? అంతర్జాతీయ మర్యాదకు విరుద్ధంగా భారతదేశంలో స్త్రీలు గనులలో పనిచేస్తున్నారు. ఇది యుద్ధప్రయత్నానికి సహాయకారి అవునా? దాని పరిణామం ఏమిటి? ఈ దేశంలో ఉన్నట్లే భారతదేశంలో కూడా యుద్ధ మంత్రివర్గం ఒకటి ఉండవలెను. భారతనాయకులకు స్వేచ్ఛాధికారము నిచ్చి భారతదేశ అవసరములను, నిర్భాంతిపెట్టుచున్న భారతదేశ సమస్యలను పరిష్కరించవలెనని కోరవలెను."

బెంగాల్‌కు మరివొకకాటకం !

వేవెల్, కేసీగారు జోక్యం కల్గించుకోకపోతే తప్పదు

'అంగట్లో అన్నీవున్నా అల్లుడినోట శని' స్థితిరావాలని డా॥ ముఖర్జీగారి హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 24:

"బెంగాల్ పరిపాలనాధ్యక్షులలో తీవ్రమైన మార్పునుచేస్తే తప్ప 1944 లో రెండో కరువు రాక తప్పదు." అని శ్యాంప్రసాద్ ముఖర్జీగారు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

"సేనుచెప్పినట్లుగానే బాలామంది అధికారులుగూడా తలుస్తున్నారు. పంగరాష్ట్రి ఆర్థికస్థితి దంగునిర్మాణం కూలిపోయింది. దేశకథలను ఆహారపదార్థాలు లభించేట్లు చూచుటమేగాకుండా పునరుద్ధరణకార్యాన్ని చేబట్టవలసివుంది. తిండికి గింజలు పుట్టిలేక పంచిపెట్టినంతమాత్రాన చాలదు. ఈ విధంగా యాచనమీద దేశార్థిక్య బిన్నంపైన ఆధారపడటం గౌరవప్రదం గాదు. ఇది వ్యక్తి పతనానికి పోతువాటుంది. ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులను పరిశీలించి ఒక ప్రణాళిక నేర్పరచి సహాయ కార్యాలకు గడుంగాలి. పూర్తిగా అశక్తులైనవారికి కొన్నిగ్రామాలకు ఒకచోట కొన్ని ఆశ్రయాలేర్పరచి వారికి తిండికి ఏర్పాట్లు చేయించాలి. శరీరకష్టంచేసి పాటుపడేవారికి పని కల్పించి సగం కూలి డబ్బులు సగం ధాన్యాలల్రింద ఇప్పించాలి. బరికిని నోరుతెరచి అడగలేక, పెయ్యిదాచి యాచించలేక, మానానికి గ్రుగ్గురూ, మాడిపోయిన మధ్యతరగతిపుటుంబాలవారు రెండో వున్నారు. రాష్ట్రజీవితానికి జీవగర్ర అయిన అట్టివారి బాగోగులు విచారించి వారిని ఒక కంట కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంవారిపై వుంది. ఇక బెంగాల్లోగత పరిమాణ్ముడికే ఎరుక. చేసుపట్టేవలలు అమ్ముకున్నారు. కొంపుతప్పాలా కుదువ పెట్టుకున్నారు. కొంపుగూడా అమ్మేసుకున్నారు. వారికి సహాయంచేసే విధానం ఒకటి ప్రత్యేకం అవసరం." అని చెప్పుకొచ్చారు.

రాష్ట్రప్రభుత్వ బాధ్యత

కేంద్రప్రభుత్వ సూచనలను రాష్ట్రప్రభుత్వంవారు లక్ష్యంచెయ్యలేదనీ, 100 కి 45 వంతులు కేవలపాపులు ప్రభుత్వం అజ్ఞాయి పేర్లందనూ దేవంతులు కొట్లమామూలు దుకాణదార్లక్రిందను వుండవలెనని భారత ప్రభుత్వంవారు సూచించారనీ తెల్పుతూ ఇలాగన్నారు: ఆకలిని సెంతమాత్రం రాష్ట్ర ప్రభుత్వంవారు పాటించలేదు. కలకత్తాను, పరిసర ప్రాంతాలను పోషించే బాధ్యత మాది అని భారత ప్రభుత్వం వారన్నారు. పంటలూ విరగపండినయి. అయినా ఇంకా ప్రజలు కూటికిలేక ఆకలితో ఎందుకు మాడవలని వస్తోందో అర్థం కావటంలేదు. ఇంకా ఈ క్లిష్టస్థితి ప్రస్తుత మంత్రివర్గంవారి అసమర్థతవల్లనే నన్నితవల్లా ఈ సాలుకైనా తొలగకపోతే దీనికి బాధ్యులు భారతప్రభుత్వం వారే. దుష్పరిపాలన సాగిస్తున్నారని అధిక సంఖ్యాకులైన ప్రజలు మంత్రివర్గంపైన తీవ్ర ఆరోపణలు చేస్తూంటే కలతత్వానికి అంటుగ్లాయిన ఒకపార్టీ ప్రభుత్వాన్ని ఇంతమందిప్రజల ప్రాణాలతో బెంగాలు మాడనియ్యటం సబబుగాదు. బెంగాల్ ప్రజలు యాచించటంలేదు. తమ శోభన కొలించుమని అర్థిస్తున్నారు. అల్లా అనగ దానికి వారికి సక్తివుంది. దాన్ని ఆలించి పాలించే విధి ప్రభుత్వానిది. వేవెల్ ప్రభువు, కాసీగారికి నిష్పక్షపాత దృష్టితో బెంగాల్‌ను వీక్షించి ప్రజలకు ప్రభుత్వానికి సామరస్యం, సహకారం నెలకొనేట్లు చెయ్యాలి. ఇలవ కారణాలేవైనా సరే ప్రజాక్షేమానికి తరువాతవిగానే ఎంచాలి.

అఖిలపక్ష మంత్రివర్గం కావాలి

"దినాజ్‌పూర్‌లో ఒకవంక ప్రజలుతిండి లేక మలమల మాడుతూవుంటే గవర్నమెంటు గిడ్డంగులలో లక్షన్నర మణుగుల బియ్యం కూలుగుమూ పడివున్నాయి. ఇతర ప్రాంతాలలోగూడా ఇల్లాగే ఎంతోధాన్యం బియ్యం ప్రజావసరాలకు గాకుండా పడివుంది. దినాజ్‌పూర్ సరుకును ఇప్పుడు మణుగు 11 రూపాయల చొప్పున విడుదల చేశారు.

బెంగాల్‌కు అఖిలపక్ష మంత్రివర్గం కావాలి. ఫజ్లుల్‌హక్కును ప్రధానిగా చెయ్యటానికి ఈ ఆందోళన అంటే అది గొప్ప తప్పిదము. కిటుకేమంటే లీగుసభ్యుడుగాని, ముస్లిం మంత్రివర్గంలోకిరావటానికి ముస్లింలీగు ఇచ్ఛగించదు. ఆవిధంగా మూస్తే శాసనసభలో 40 మంది ముస్లింలకు స్థానమే వుండదు. గాకపోతే ఆహార విషయాలను పునర్నిర్మాణ కార్యక్రమాన్ని మాత్రం ఆలోచించటానికొక హిందూ ముస్లిం ప్రతినిధులు గల మంత్రివర్గ నిర్మాణం అవసరమనీ, వీరికి సలహా నివ్వటానికి ఒక కౌన్సిలు అవసరమనీ సూచించబడినది. మంత్రివర్గంలో పనిచెయ్యటానికి ఇచ్ఛగించని కాంగ్రెసు ఆ కౌన్సిలులో పనిచెయ్యటానికి అంగీకరించింది.

మిలిటరివారి సహాయం

అత్యవసరమైన చోట్లకు విమానాల ద్వారా గూడా మిలిటరీవారు మందులు, గంగాలు, జంపకానాలు సరఫరాచేసి మిలిటరీవారు చాలా ప్రశంసనీయమైన సహాయం చేశారు. వీరికి ప్రజలంతా తోడ్పడటం ముదావహం. ఈ సన్నాహాలన్నీ ప్రభుత్వం క్రింద లేదుచేసివుంటే ఎంతోబాగుండేది. మొత్తం కుంజాగా లెక్కప్రకారం వారానికి 50 వేలమంది చొప్పున ఆకలిచావుధ్వాధచే 25 లక్షల మంది చనిపోయియుంటారు. వ్యాధులమూలాన మరో పది లక్షలమంది మరణించి వుంటారు.

నాజీ నాయకులకు తలవని తలంపు

లెనిన్‌గ్రాడ్ యుద్ధం గూర్చి జర్మను ప్రకటన

సోవియట్ సేనల విజృంభణ

లండను, జనవరి 24:—

నోవోగ్రాడ్ ప్రాంత పోరాటాన్ని గూర్చి జర్మను వార్తాసంఘం ఇల్లా చెబుతోంది:—జర్మనుసేన లీప్రాంతాన వున్న ప్రాంతాన్ని వదలిపోయినవి. సోవియట్ సేనలు ధీరంగి బలంతో జర్మనుసేనలపై వత్తిడి హెచ్చించినవి.

జర్మనుసేన లూగాపైపునకు వెనక్కు తగ్గినవని రాయిటర్సువార్త తెలుపుతోంది. పుష్కిన్, పావ్‌లోవస్ క్లుట్స్కీగూడా పట్టుబడెనని గదింకా-నార్వా పైత్వేపైను చేజిక్కుబడెనని అధికారకీర్యా ప్రకటించబడినది.

రష్యనుసేన పురోగమనం

రష్యనుసేనల పురోగమనం మంచుబంతిలాగుతోంది. చుడోవాకు నాల్గుమైళ్లదూరంలో రష్యనులు వున్నారు. ఇది వీరివశమైందంటే లూగాపైపుకు పోవటానికి వేరే జర్మనులకు రైలుమార్గాలు లేవు. జర్మనులు చాలా జెబ్బలు తింటున్నారు. ఇంకా వాళ్లపాట్లు ముందున్నవి.

లెనిన్‌గ్రాడ్ రంగాన పోరాటం గత 24 గంటలలో నూత్న తేజాన్ని పుంజించింది.

లెనిన్‌గ్రాడునుంచి నోవోగ్రాడ్ వరకువున్న ఫీల్డుమార్షల్ కుచ్లర్ సేనను తిరుగగొట్టవలెనని నాల్గు రష్యనుదళాలు పనిచేస్తున్నవి. ఒక్క లెనిన్‌గ్రాడు రంగంలోనే 25,000 జర్మన్లు పదిరోజుల్లో హతులవటమూ, రోజురోజుకూ చాలమంది ఖైదీలుగా చిక్కటమూ తటస్థిస్తోంది.

రష్యన్లు లెనిన్గ్రాడుదగ్గర విజృంభిస్తారని జర్మన్లకు తెలియక తమశీతకాలపుదుస్తులు ఇతరరంగాలవారికి పంపారని వారు పోరుకు సిద్ధంగాలేరనీ అమెరికన్ వ్యాఖ్యాత మాస్కోనుంచి చెబుతున్నారు.

వాంగ్ చింగ్‌వీ హత్యాయత్నం

ఆరుగురికి ఉరిశిక్ష అమలు

లండన్, జనవరి 24:—

నాంకింగ్ ప్రభుత్వ ప్రధానమంత్రి వాంగ్ చింగ్‌వీగారిని హత్యచేయ యత్నించిన 6 గురు మనుష్యులను అధికారులు అరెస్టుచేసి వెంటనే ఉరితీశారని జర్మను అధీనమైన విషీరేడియో యీవాళ ప్రకటించెను.

నెట్టూనో పట్నం మిత్రవశమైనది

ఇటలీలో మిత్ర పురోగమనం

గారిగ్లియానోవద్ద జర్మను తిరుగుదాడులు

లండను, జనవరి 24:—

"ఇంతవరకు అంతా సవ్యంగానే నడుస్తున్నది. జర్మనుసేనాను లీసారిగూడా తమ సంప్రదాయాలను అనుసరిస్తే - త్వరలోనే మన కొత్త స్థావరాలపై జర్మనుసేనలు తీవ్రంగా సాగింపవచ్చు."

రోమునకు దక్షిణంగా నెట్టూనోరేవువద్ద దిగిన మిత్రసేనల పురోగమనాన్ని గురించి, ప్రసంగిస్తూ జనరల్ విల్సన్‌గారు పైవిధంగా అన్నారు. జర్మను తిరుగుదాడిని అవలీలగా తిరుగగొట్టడానికి అవసరమగు సన్నాహాలన్నీ పూర్తియైనవనిగూడా విల్సనుగారు ప్రకటించారు.

నెట్టూనోరేవును, పట్టణమునుగూడ మిత్రబలములు పూర్తిగా ఆక్రమించుకొనినవనీ, మిత్రసేనలు కొన్ని నెట్టూనోనుండి త్వరితగతిని పడమటగా చొచ్చుకొని పోవుచున్నవనీ మిత్రపైనికాధికారులు ప్రకటించారు. ఇటీవలి వార్తల ప్రకారం, మిత్రసేనలు నాల్గుమైళ్లు లోనికి చొచ్చుకొని పోగల్గినవి. అంటే కోస్తామీదుగా రోమునకు జనరస్తాను ఇంకనూ, 8 మైళ్లదూరంలో మాత్రమే వున్నారన్నమాట. ఇంతవరకు జర్మను ప్రతిఘటన ఎచ్చటా చెప్పదగినంతగాలేదు. మిత్రబలము లిటుల దిగునని వలంచియుండకపోవుటవల్ల జర్మను లింకా తిరుగుదాడికి సిద్ధపడ లేదని అనుకుంటున్నారు.

నెట్టూనోకు 57 మైళ్లు దక్షిణంగా, గారిగ్లియానో నదీప్రాంతమున జర్మనులు ఇది వరకుకంటె తీవ్రతరంగా దలపడి భీకరంగా పోరాడుతున్నారు. ఈ పోరాటపు తెరమరుగున, తమ సేనలలో కొంత భాగాన్ని జర్మనులు ఉత్తరంగా ఉపసంహరించుకున్నట్లు కన్పిస్తున్నది; కాస్సీనోనుండి రోమునకు జనరస్తాను కాపాడుకొనడానికి గూడా జర్మనులు చాల సన్నాహాలు చేస్తున్నారు.

ఈలోగా జర్మనులు దక్షిణానికి సేనలను పంపకుండా చేయడానికి గాను మిత్రవిమానాలు రైలుమార్గాల మీదను బాటలమీదను తీవ్రమగు దాడులు సాగిస్తున్నాయి.

జర్మన్ ప్రజల భవిష్యత్తు

హిట్లరు-క్విస్లింగ్ సమాలోచనలు

బర్లిన్, జనవరి 24:—

హిట్లరు, నార్వే ప్రధాని క్విస్లింగుతో సంప్రతింపులు జరిపినట్లు జర్మన్ వార్తాసంఘం ప్రకటించింది. జరుగనున్న యుద్ధచర్యలను పురస్కరించుకొనియు, యూరోపు ఖండమునకు సంబంధించిన ముఖ్యవిషయములను గూర్చియు జర్మనుజాతిప్రజల భవిష్యత్తును గూర్చియు చర్చలు జరిగెను.

నార్వేలోవున్న యితర నాజీ నాయకులు పోలీసు ప్రధానోద్యోగి జోనాస్‌లై గారు కూడా హిట్లరును దర్శించిరి.

ఐ. సి. యస్. ఉద్యోగి అరెస్టు

మదరాసు, జనవరి 25:—

చెంగల్పట్టు సబ్ కలెక్టరు శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. గారిని జిల్లా పోలీసు సూపర్నింటెండెంటు శ్రీ టి. జేవసహాయంగారు నిన్న ఉదయం చెంగల్పట్టులో అరెస్టుచేసి సెంటుథామస్ మౌంటుకు తీసుకొనివచ్చిరి. ఇండియను పీనలుకోడు 409 సెక్షనుక్రింద (ప్రభుత్వోద్యోగిచే నమ్మకద్రోహం) నేబడిన క్రిమినలుకేసునకై వారిని నిన్న సాయంత్రం రాజమహేంద్రవరమునకు తీసుకొనిపోయిరి.

ప్రాసిక్యూషనుకు అనుమతి

స్వామినాథన్‌గారు రాజమండ్రి సబ్ కలెక్టరుగను జాయింటు మేజస్ట్రేటుగ నుండగా కోర్టులోవున్న కొన్ని మొత్తముల దుర్వినియోగ మొనర్చునని ఆరోపణ అయియున్నది. ఈ విషయమును విచారించుటకై నియమించబడిన సర్. డి. ఆల్సిరీలీగారి సలహాపై ప్రభుత్వమువారు ప్రాసిక్యూషను చేయించుటకు అనుమతి నొసంగిరి.

బ్రిటిష్‌సామ్రాజ్యంలేకుంటే ప్రపంచశాంతి లేదా?

కామనువెల్తుదేశాల స్వాతంత్ర్యప్రకటనే

వెస్టుమినిస్టర్ చట్టం

టోరాంటోలో బ్రిటిష్ రాయబారి హాలిఫాక్సుప్రభువు పలుకులు



టొరాంటో, జనవరి 25:—

నేడు బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సుప్రభువు బ్రిటిషు కామన్‌వెల్తును గూర్చి యిచ్చిన సందేశమిచ్చుచు యిట్లు చెప్పెను:—

వెస్టుమినిస్టరు స్టాటూటు ద్వారా బ్రిటిషు సామ్రాజ్యమునందలి అధినివేశములకు సమాన ప్రతిపత్తి చేకూరెను. కాని వివేకాంగ విధానము, దేశరక్షణలకు సంబంధించిన క్లిష్టసమస్యలను మనకు స్టాటూటు పరిష్కరింపలేదు. ముఖ్యవిషయములలో అందరికి ఒకేవిధానం విధానమున్నదో అలాగే యితితంతేనరాని మేలు కలుగును. ఇట్లులే దేశరక్షణ విషయమున గూడ ప్రతిజ్ఞామునకు ప్రత్యేక బాధ్యత లున్నవి, అందరికి ఒకే విధమైన విధానముండుటవసరము.

1939 డిసెంబరు 3 నేడీన యుద్ధం ప్రారంభమైనప్పుడు, తాముసూచి దానిలో చేరవలెనా లేదా యను సంగతియు ఆధినివేశములలో మనయిం చెను. అవి పట్టి పశుమనుజక్కు తెలిపి తక్కిన 2 పక్షేశ మూడును

అమెరికాతో ఇండియాకు సరాసరి సంబంధం

ఏర్పరచమని ట్రేడ్ కమిషనర్‌కు విజ్ఞప్తి

ఆంధ్రవాణిజ్యసంఘానికి కృపలానీ వాగ్దానం

చెన్నపురి, జనవరి 24:—

న్యూయార్కుకు ఇండియన్ ట్రేడ్ కమిషనరుగా వెడుతూన్న ఎస్. కె. కృపలానీ ఐ. సి. ఎస్. గారికి నిన్న సాయంత్రం ఆంధ్ర వాణిజ్య సంఘం తరఫున గౌరవ కార్యదర్శి టి. వి. యతిరాజులు చెట్టిగారు ఈ క్రింది విజ్ఞప్తిని సమర్పించారు. "ఇంతవరకు భారతదేశం ఋణగ్రస్తంగా వుండినది. అదంతా ఇప్పుడు రూ. 800 కోట్ల నిలవగా ఎట్లా మారిందీ మీకు తెలుసు. ఇప్పటి బలుపువల్ల ముప్పు ఏర్పడేట్టుంది. ఈ స్టర్లింగు నిల్వలను డాలర్ల మారకంలోకి కొంతవరకు మార్పించటం అవసరమని మా విన్నపం. అమెరికాలో ఇండియాకు నేరుగా వ్యాపారసంబంధాలేర్పడాలి. ఇప్పుడున్న నిల్వల విషయంలో జాగ్రత్తపడకపోతే పనికిరాని యంత్రాలన్నీ పంపి మీ నిలవల కిది సరి అని బ్రిటను అనవచ్చు. మేము మయ్యలేని ఋణభారపు మా నెత్తివేసి స్టర్లింగు నిల్వలకు సరిపెట్టవచ్చు. అందువల్ల ఈ దేశం పారిశ్రామికంగా వెనకటానికి అమెరికానుంచి యంత్రాలరవాణాకు మీరు కృషిచెయ్యాలి. అరువు కవులు వ్యాపారం ఇండియాను - అమెరికా నేరుగా జరపాలి. మన ప్రజలు కూటికిలేక చచ్చిపోతూన్నా అమెరికా మొదలైనవి దేశపైనికులకు రూ. 50 కోట్ల ఆహారం నుంచి సప్లయిచేశాం. అందువల్ల అమెరికానుంచి ఆహారపదార్థాలు గూడా దిగుమతులు చేయించాలి. అధిక చలామణిని తగ్గించటానికి పెండి బంగారాలను మన దేశానికి తిరిగి రప్పించాలి. ప్రజలను డిఫెన్సు బాండ్లు కొనమని నిర్బంధించి బాధించటంకన్న ప్రభుత్వం ఈ పనిచేస్తే బాగుంటుంది.

శ్రీ కృపలాని జవాబు

శ్రీ కృపలానిగారిల్లా సమాధానం ఇచ్చారు:—మీరు చెప్పిన అన్నివిషయాలపైనా నాచేతనైనంతవరకు సహాయంచేస్తాను. బ్రిటనుకుగాని, భారతదేశానికిగాని అమెరికాలో పరిమితమైన కొన్ని డాలర్ల నిల్వలంటె హెచ్చువుండటానికి అమెరికన్లు అంగీకరించరు. మీకు అమెరికానుంచి ఏ ఏ యంత్రాలు గావాలో అన్నిరాష్ట్రాలవారూ స్పష్టంగా చెప్పి ధనాన్ని పంపించాలి. అంతేగాని మీకు యంత్రాలు కావాలంటే చాలదు. యంత్రాలతోపాటు ప్రవీణులను గూడా పంపే ఏర్పాటు నేను చూస్తాను. మీరు సరుకు ఏకో వుత్పత్తిచెయ్యటమే గాక మేలురకం సరుకు వుత్పత్తి చెయ్యటం మీ లక్ష్యంగావాలి. భారతదేశంలో ప్రతిగ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసే సన్నాహాలుచేస్తే తప్ప భారతదేశంలో తగినన్ని పరిశ్రమలు పైకి రావు. అమెరికావారు అన్నంగా యంత్రాలను అమ్మకపోయినా 25 ఏండ్లకు కాలుకు ఇస్తామన్నా మనం పుచ్చుకోవటం లాయిక్. ఇక ఆహార పదార్థాలవిషయంలో తగినన్ని నాకలులేవు. పైగా రాబోవు 18 మాసాలలో ఆహారపరిస్థితి మరింత క్లిష్టం కాగలదు. అందువల్ల మనం కొంచెం ఆశపెట్టుకొనాలంతేగాని మన కోసం 30 కోట్ల టన్నుల ఆహార పదార్థాలు లేవైనా పంపిస్తామన్నా ఇప్పుడు మిత్రరాజ్యాలకున్న నౌకలన్నీ వుపయోగించినా అవి మనకు దినమతికావు. మన దేశంలో యంత్ర ప్రక్రియలు తగినంతమంది తయారుగావాలి. సమస్తాగిరి వుద్దేశించబడిన విశ్వాసవిధానం మారిపోవాలి. దానిప్రయోజనం తీరిపోయింది. ప్రజలకు ప్రయోజనకరమైన విశ్వాసవిధానం గావాలి. మనలో మనం విభిన్న రాష్ట్రాలవారం పోటీపడక అన్ని రాష్ట్రాల్లో తలో పరిశ్రమ స్థాపించేట్లు ఎవరి యంత్రాలు కావాలో స్పష్టంగా చెప్పకపోతే వారని సుగమం కాదని మనవి చేస్తున్నాను."

అనంతరం ముస్లిం వాణిజ్య సమితివారు, ద. భారత వాణిజ్యసంఘం వారుగూడా వారివారి భావాల్లోవిజ్ఞప్తులు సమర్పించారు. వారంవారం అమెరికన్ మార్కెటులోకు, తమసలహాను పంపటానికి ప్రభుత్వస్తామని ఎపుడానిగారు చెప్పారు.

క్రిప్సు నాటకం: తెరవెనుక భాగోతం

లిన్‌లిత్‌గో, వేవెల్ జోక్యంవల్ల రాయబారాలు భగ్నమైనవా?

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 24:—

ఈ నాటకములో ముఖ్య పాత్రధారులగు లిన్‌లిత్‌గో ప్రభువు, క్రెయిసు, సంస్థానాధిపతులు లేనిసమయమున క్రెయిసుగారి కథనమును అన్వయించుకొనుటయు, ఎంతవరకు నిజమో తెలిసికొనుటయు కష్టమగుచున్నది. ఐనను, సంస్థానాధిపతుల దౌత్యపు సర్ స్టాఫర్డు అవలంబించిన వైఖరి, ముఖ్యముగా నూతనపరిస్థితుల కనుగుణముగా సంస్థానాధిపతులు సంఘములను మార్చు విషయమై ఆయన అవలంబించిన వైఖరి సంస్థానాధిపతులను ధైర్యభ్రాంతులను గావించెనని యిచ్చట చెప్పుచున్నారు.

సంస్థానాధిపతుల వైఖరిని దృష్టముచేయుటకు, సంస్థానముల ప్రతినిధి కలుకదు అప్పుడు పొలిటికల్ అడ్వయిజరుగా నుండిన క్రెయిసుగారివద్దకు వెళ్ళెను. క్రెయిసుగారాయనను లిన్‌లిత్‌గో ప్రభువువద్దకు తీసికొనివెళ్లగా క్రిప్సు సంస్థానాధిపతుల కేమి చెప్పెనో వ్రాతపూర్వకముగా తెలుపలసినదని లిన్‌లిత్‌గో ప్రభువు కోరినట. సంస్థానాధిపతులు వ్రాతపూర్వకముగా తెలిపినదానిని లిన్‌లిత్‌గో ప్రభువు కేబిలుద్వారా లండనుకు తెలియజేసెను. ఈ కేబిలు పంపిన తరువాతనే, లిన్‌లిత్‌గో ప్రభువు యొక్కయు, అప్పుడు భారత వ్యవహారాధిపతిగా నున్న దేశాలు ప్రభువు యొక్కయు అంగీకారము పొందినగాని ప్లానును మార్చ వీలు లేదని సర్ స్టాఫర్డుకు లండనునుండి తాకీదులు వచ్చెనని యు, లిన్‌లిత్‌గో, వేవెలు ప్రభువులిద్దరు ప్రత్యేకముగాను, స్వతంత్రముగాను తమ అభిప్రాయములను లండనుకు తెలియజేసినారని యు, క్రిప్సు ప్రయత్నములు గన్నమగుటకిదియే ఆధారకారణ మనియు కొందరనుచున్నారు. ఈ సంగతులన్నియు నమ్మదగినవని తలంపబడు తావులనుండియే తెలియవచ్చినవు కేవలము వినికిడిపైనే ఆధారపడియున్నవి.

ఈ రాయబారముల సమయమున సంస్థానముల ప్రతినిధిగా నవనగర్ జాంసాహెబు గారు ఢిల్లీలో నుండిరి. ఈవివాదమునుగూర్చి ఆయన వ్రాతపూర్వకముగా తమైన తెలుపుచో, క్రిప్సురాయబారవర్గము విధించినందుకు నిజమైన కారణములు తెలియగలవని యిచ్చట తలంపబడుచున్నది.

సర్ ఫిరోజ్ నూన్ లండనుయాత్ర

యుద్ధమంత్రివర్గసభ్య, అధినివేశప్రధాని లక్షణ సందర్భమున సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు లండను వెళ్లి అరుదారములపాటుపడు రనియు, అతనిస్థానే బౌద్ధాలిక ముగా నెవ్వరిని నియమింపరనియు తెలియచున్నది.

ఢిల్లీలో ఏప్రిలు 1 తేదీ నుండి రేషనింగు

న్యూఢిల్లీ, జనవరి 24:—

ప్రాంతఢిల్లీలోను న్యూఢిల్లీలోను ఏప్రిలు 1 వ తేదీనుండి రేషనింగు అమలుచేయుటకు యేర్పాట్లు జరుగుచున్నవి. బలుకై 400 మంది సిబ్బందిని నియమించుచున్నారు. ఆహారపదార్థములను పారవేయకుండ చూచుటకు అనుపానములను తగినట్లుగా చేయవలెనని హోటళ్లవారికి ఉత్తరవులు గావింపబడినవి.

ఢిల్లీలో యజ్ఞము

ఇటీవలి యుద్ధము, ఢిల్లీలో 11 రోజులు నిర్విరామముగా యజ్ఞముచేయుట జరిగినట్లు పూర్తి కావచ్చుచున్నది. 100 యజ్ఞగుండములలో నెయ్యి, జన్నము, పాలు కలుపుచున్నట్లు అమలుచేయబడును. ఇందుకు 10 లక్షలు ఖర్చగును. ప్రస్తుతసమయమున యితరపదార్థములు ఆహుతిచేయు విషయమై ప్రధానికాధికారుల యుక్కయు, ఆహారశాఖప్రభువు సర్. జె. పి. శ్రీవాస్తవగారి యుక్కయు అభిప్రాయ మేమో తెలియదు.

లండన్, జనవరి 25:

అమెరికను విమానాలు రోమ్ మీద మధ్యాహ్నం సోషియా పట్టణముపై దాడిచేసెనని జర్మనువార్తాసంఘం తెలుపుచున్నది.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశిష్ట్ర వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కర్ణపుటైంపు జల్దు. 2-0-0. వ్యాకిలను పోస్టేజితోభాటు రు 2-8-0 పంపిన వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

రూ. 500 గ్యారంటీ బహుమతులు రావడమంటే చెంబునే మూడు రాయిస్తుపులు పంపుడూ చూడు వ్రాయండి. తప్పకపోతేనే గెలవండి!

చిరునామా: — మనోహరి కాంటెస్టింగ్, కాకినాడ.

ఆరోగ్య మందిరము

సర్వ సుఖమైదానము

గవర్నరుపేట — బెజవాడ.

ఈ యుద్ధము ముగిసే వరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి.సి.యం., భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు చక్కని సదుపాయములు గలవు.

పెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1944-45 సం॥కు తూర్పు గోదావరిజిల్లా బోర్డువారు సంబంధించిన (1) అమ్మవేయుట, (2) బైండింగుచేయుటపనులకు కాకినాడ, జిల్లాపరిషత్తు ప్రెసిడెంటుగారికి తే 2-2-1944 తేదీ సాయంకాలము 4 గంటల లోపున చెరునట్లు పేరుపేరుగా సీలుకవిన కొంటేరు సీలుపాటయినది.

పెండరుపరతులు పగయితే వివరములు జిల్లాబోర్డు ఆఫీసులో ఆఫీసు ఉన్నరోజులలో దరఖాస్తుమీద అడిగి తెలిసికొనవచ్చును.

బి. బి. సర్వారాయుడు,

ప్రెసిడెంట్, తూ॥గో॥జిల్లాబోర్డు, కాకినాడ.

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

సీసా రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి.

సౌత్ యిండియాకు యేజంట్లు:

బ్రైట్‌సన్ అండ్ కో., 117, ఆర్మీనియన్‌వీధి, మద్రాసు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు,- సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచ్

రూ. 13/15/-

సరియైన క్రొమువాచీలు, 5 సం॥ల్ల గ్యారంటీ గ్రామఫోను రూ. 13/15/- శ్రేష్ఠమైనది. రూ. 14/8/- 10 సంలు గ్యారంటీగల కోట్లుగోల్డు ప్లేటెడ్, 6 జాయిలు గలది. రూ. 16-8-0 స్త్రీల సైజుదే రు. 18-14-0 పోస్టేజి 0-12-0 రెండు గడియారాలు బరేషారి కొనువారికి పోస్టేజి ఉచితం. ఒక ఫౌంటెన్‌పెన్ బహుమతి, ఒక ఫౌంటెన్‌పెన్ ప్రతి ఆర్డరుతో ఉచితం. ఇంగ్లీషులో వ్రాయుడు.

CALCUTTA CLOCK CO. (Sec 396 D) Post Box No. 12203, Calcutta.

పాలసుగంధితైలం

సదామేహము, మేహపొడలు, పచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం

20 యం॥ తర్చు రు. 1-12-0. వి.పి. రు. 0-9-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద సమాజము, పెరియేరి, నెల్లూరుజిల్లా, మద్రాసు రాష్ట్రం—7, సీతమొలకిట్ట, జాతికుసుమ, పెద్దపాలేరు మొదలగునవి.



గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ సు॥ ప్రథమ 1944 సం॥ జనవరి 26 బుధవారం

బు॥ ప్ర రా 8-32 శ్ర సా 6-43 వర్జ్యం రా 10-26 ల 11-55 కు

శు॥ ద్వితీయ జనవరి 27 గురువారం

సు॥ ద్వి సా 6-11 తృ సా 5-4 వర్జ్యం రా 11-45 ల 1-15 కు

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య బు॥ అమా॥ మంగళవారము

న్యాయం కాదు!

చెన్నపట్టణమున 'వంటచెరకు' నకు రేషనింగు విధానము కొలదిరోజులలోనే అమలు జరుపబడునని తెలియుచున్నది. కట్టెలకొరకు సకల కష్టములును బడుచున్న చెన్నపట్టణ వాసులకీ వార్త కొంత సంతసమును గల్గించుననుటకు సందియములేదు; కాని, ఈ పద్ధతి ప్రజల కష్టముల నెంతవరకు తొలగించునో చెప్పుట కింకను వీలులేదు. అది చాలవరకు, ప్రభుత్వమువారు రేషనింగున కనుసరించు పద్ధతులపై నాధారపడియుండును. ఆ పద్ధతు లెవ్వియో అధికారు లింకను బయటపెట్టలేదు; బియ్యము రేషనింగులో పలె వంటచెరకు విషయమున గూడ "పేదధనిక" విచక్షణలేక, సరిసమానభావముతో ప్రభుత్వమువారు రేషనింగు నమలు జరిపినయెడల, అన్నివర్గములవారికిని, సంతృప్తిని చేకూర్చుటకు సందియము లేదు.

కాని, వంటచెరకు విషయమున ప్రభుత్వమువారట్టి పద్ధతి ననుసరింపదలచినటుల తోచదు. ధనికు లగువారి కెక్కువ వంటచెరకును పేదతరగతుల వారికి తక్కువగను ఒసగుటకు అధికారులు నిర్ణయించిరని తెలియుచున్నది. అధికారు లిపుడు గావించుకొనని నిర్ణయముల ప్రకారము వారమునకు 50 యూనిట్లు బియ్యము పుడకలవలసిన కుటుంబము, నెలసరి ఆదాయము రు 30 లకు మించని పేదతరగతికి చెందియున్నచో, వారికి నెలకు 1 గుండు అనగా 56 పౌనుల కట్టెలు మాత్రమే యొసగబడునట. 126 యూనిట్లు బియ్యము పుడకు కుటుంబమైన 1½ గుండ్లను అంతకంటె ఎక్కువబియ్యము ముపయోగించు కుటుంబమైన 2 గుండ్ల కట్టెల నొసగెదరట. ఈ కుటుంబములు, ఎక్కువ ఆదాయము గల్గి ధనిక శ్రేణిలోనికి పైపైకి పోయిన కొలదియు 20, 25 గుండ్లవరకు నొసగెదరు. అనగా సంఖ్యయందు బహుకే పరిమాణము గల కుటుంబము పేదదైనచో నెలకొక గుండు కట్టెలు మాత్రమే వారికి లభించును. వారే ధనికులైనచో 20 గుండ్లవరకు నొసగెదరు.

ఇట్టి విచక్షణకు సరియగు కారణమెద్దియు గూడ గనుపింపదు. వంట మొదలగు వానికి పేద కుటుంబములో నెంత వంటచెరకు కావలెనో, ధనిక కుటుంబములలో గూడ సంతియగాని, అంత కెక్కువ పట్టునని యెవరును చెప్పజాలరు. అగ్నిదేవునకు పేద, ధనిక పక్షపాతము లేవు. అట్టిచో నెవ్వారికి తక్కువ కట్టెలు, ధనికుల కెక్కువ కట్టెలను అధికారులెటుల నిర్ణయించిరో దురూహ్యముగ నున్నది. నిజమాలోచించినచో, పేద తరగతుల వారికే ఎక్కువ కట్టెలు కావలసియున్న వి. అధికాదాయములు గల వారు వెల యధికముగ నిచ్చియైనను బొగ్గును గూడ కొని ఉపయోగించుకొనగలరు. తక్కువ ఆదాయము గల వారు హెచ్చువెలల నొసగి బొగ్గును కొనజాలరు. అందుచే వారు తక్కువ ధరకు లభించు కట్టెలపైననే పూర్తిగ నాధారపడవలసియున్నది. అట్టిస్థితిలో తక్కువ ఆదాయము గల వారి కొసగు కట్టెల పరిమాణము నీ విధముగ తగ్గించుటకంటె అన్యాయముండదు.

ఇదిగాక తక్కువ ఆదాయములు గల మొదటి మూడు తరగతులవారికిని అధికారులు నిర్ణయించిన పరిమాణము ప్రతివారికిని దిగ్భ్రమ గల్గించకమానదు. పేద కుటుంబములు— చిన్నవైనచో నెలకంతకు ఒక గుండుతోడను మరీ పెద్దవైనచో, రెండు గుండ్ల కట్టెలతోడను సరిపెట్టుకొనవలెనట! ఎంత చిన్న కుటుంబమునైనను ఇవి, ఒకవారమునకైనను చాలవు. పేదతరగతుల కనీసావశ్యకతల సంతృప్తిపరచుటకైనను మొదటి మూడు ఆదాయవర్గముల వారికిని ఇపుడుద్దేశించిన దానికంటె నాల్గు రెట్లయిన నొసగు టవసరము. లేనిచో, ధనికులును, పెద్దయుద్యోగులును, పేదప్రజల నోళ్లనుకొట్టి, రేషనింగు పేర తమ పౌకర్యములను సౌభాగ్యములను భద్రపరచుకొనిరను ఆరోపణనుండి తప్పించుకొనగల్గుట కష్టము. వ్యస్తుల ఆదాయమునుబట్టి సరుకును పంచు ఈపద్ధతిని "రేషనింగు" అనుటకంటె హాస్యాస్పదముండదు.

మ. పసిఫికు ప్రాంతాల ధర్మకర్తృత్వం

పరిపాలనాధికారం

అచ్చటి జాతులకే సుంపాలి

న్యూయార్కు, జనవరి 23:—

అమెరికాయందలి న్యాయశాండు మంత్రి నాల్టరు నాథుగారు విదేశాంగసంఘంలో ఉపన్యసిస్తూ యుద్ధానంతరం దక్షిణ పసిఫికు ప్రదేశాలలో సాంఘిక ఆర్థిక రాజకీయవిధానములను అభివృద్ధిచేయుటకు ఒక ధర్మకర్తలసంస్థ నెలకొల్పుట అవసరమని చెప్పెను. యుద్ధానికి ముందు దక్షిణపసిఫికు దీవులు యేజాతుల అధికారముక్రింద నుండెనో ఆ జాతులకు యీధర్మకర్తృత్వం నెలకొల్పు బాధ్యత యుండవలెను. వేయుటకు పరిపాలనలో బాధ్యతయిచ్చి వారు స్వపరిపాలనా పద్ధతులను తక్కిన్చు పొందటానికి అవకాశ మీయగలెననిరి.

బర్మాలో మిత్రబల పురోగమనం

న్యూఢిల్లీ, జనవరి 23:—

అరాకాన్ సంగంలో పాంగ్‌డా ప్రాంతంలో ఒక గ్రామం జనవరి 21 వ తేదీ రాత్రి మిత్రబలముల వశమైనది. మయూ పర్వత శ్రేణికి పూర్వపు బుథిడాంగ్‌కు రెండున్నరమైళ్ల దూరాన ఒక స్థావరాన్ని (సుట్టను) బ్రిటిషు బలములు వశపరచుకున్నవి. మిత్రబలపురోగమనం సాగుచున్నది.

చిండ్విన్‌లోయలో నైరృతి పసిఫికులో పలెనే, కాల్పలములకు విమానబలములకు పోరై అనేక తావులలో మిత్రబల విజయమునకు కారణభూతమైనవి.

మోంగాంగ్, పెగు, ప్రోమ్యుంగ్యాన్ ఇత్యాదిగా శత్రుస్థావరములపై మిత్రవిమానములు యథావిధిగా దాడులు జరిగినవి.

అ॥భా॥ హిందూమహాసభ

కార్యవర్గ సమావేశ సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 23:—

అ॥ భా॥ హిందూమహాసభ కార్యవర్గ సమావేశం రెండురోజులుగా జరిగి శుక్రవారమగుపెను. హరిపూర్వ సంఘటనలను ఖండిస్తూ అందుకు బాధ్యులనవారిపై చర్య తైకొనవలెనని ప్రభుత్వమును కోరుతూ కార్యవర్గము తీర్మానము గావించెను.

బెంగాలులో ఆహారపట్లయి కొద్దమునకు సరిగా సంబంధించక పోవుటను గుర్తించి ఇండియా ప్రభుత్వం తనచర్య తైకొనవలెనని క్షామబాధితు లేకాక తీర్మానం గావించిరి.

శ్రీ ఆర్. యస్. పండిట్‌గారి మరణమునకు విచారము వెలుబుచ్చుతూ తీర్మానం గావింపబడెను.

జాతీయ సంఘముల నిషేధం

రాష్ట్రములో యుద్ధసోదాలు

21 వ తేదీ సాయంత్రం 6-8 గంటల మధ్య పట్టణ జాతీయవిద్యార్థిసంఘం కార్యదర్శులైన శ్రీ సూర్య నారాయణ, శ్రీ సత్యనారాయణ శాస్త్రిగార్ల యిళ్లు సోదాచేయబడి, ఒక ఉత్తరం తీసుకు వెళ్లబడినది. నిషేధపత్రము లేమియు లేవు.

గుడివాడ నెస్ట్రూస్టూడియో సోదా

జనవరి 21: నిన్న పుదయం ఇచటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారున్ను సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్‌గారు న్ను కొంత పోలీసు సిబ్బందితో వెళ్లి నెస్ట్రూస్టూడియోను సోదాచేసిరి. నిషిద్ధవాఙ్మయం ఏమీ దొరకలేదనియు కొంతమంది కమ్యూనిస్టుల ఫోటోగ్రాఫులను మాత్రం తీసుకువెళ్లిరనియు తెలియుచున్నది.

కృష్ణాజిల్లాలో ఇండ్లసోదాలు

బందరు, జనవరి 24:

నిన్నటి సాయంతరము, చల్లపల్లి పోలీసువారు, అచ్చటి సేవనల్ స్టూడెంట్సు యూనియన్ కార్యదర్శి, పి. గిరిజాపతిగారి ఇంటిని సోదాచేసిరి. అవనిగడ్డలోని సేవనల్ స్టూడెంట్సు యూనియన్ కార్యదర్శి కె. ఆదియజ్ఞ నారాయణగారి యింటిని, అచ్చటి పోలీసువారు సోదాచేసిరి. యూనియన్ అధ్యక్షులు, టి. కోటీశ్వరరావుగారి ఇల్లును నిన్ననే సోదాచేసిరి.

బెజవాడ, జనవరి 23:

తొమ్మిదవ జాతీయ విద్యార్థి సంఘకార్యదర్శి గరికపెట్ల శ్రీరామశాస్త్రిగారి ఇల్లున్ను గల్లా రాములుగారి ఇల్లున్ను పోలీసువారు సర్చిచేసిరి. వారి ఇండ్లలో విద్యార్థిసంఘ సభ్యత్వపు రసీదులు దొరకినవి. వీరి నిర్బంధిని పోలీసుస్టేషనందు వుంచి తర్వాత వదలివేసిరి.

కారణము తెలుపమని నాయకుల కోరిక

ఎ. సూర్యశివసుగారు యిట్లు ప్రకటించుచున్నారు: —

జాతీయ విద్యార్థి సంఘము రాష్ట్రమంతటను నిషేధించుచు ప్రభుత్వంవారు గావించిన ఉత్తరువు 40000 విద్యార్థి సభ్యులపై పిడుగుపడినట్లుంది. ఆంధ్రదేశంలో వేరువేరు విద్యార్థుల సభలు నిర్వహించుచుండగా స్థానిక పోలీసులవి విచారణని ఎంచితిమి. కాని నేడు ప్రభుత్వ ఉత్తరువు, విద్యార్థులలో జాతీయోద్యమమును అణచివేయుటకు ప్రభుత్వంవారు పట్టుదలతో నున్నారని స్పష్టమగుచున్నది. భారతజాతీయ కాంగ్రెసు గూడ సంస్థగ ఎన్నడు నిషేధింపబడలేదు. ద. ఇండియాలోని విద్యార్థి ప్రపంచమంతా యీ నిషేధమును తీవ్రంగా నిరసించును. ఎందరెన, జాతీయ విద్యార్థి సంస్థ విద్యార్థులను స్వార్థపరులనుబయటి నాయకులతంత్రములనుండి తప్పించి, విద్యార్థులు నిర్మాణాభివృద్ధి కార్యక్రమములందు పనిచేయుట కుద్దేశించబడింది. న్యాయవిరుద్ధ మనుటట్టి, రహస్య కుట్రచర్యలతో యీ సంస్థకు జోక్యమున్నట్లు రుజువుచేయు సాక్ష్యం యించుకైన ప్రభుత్వంవారు చూపలేరని నేను వారు చేసి చెప్పగలను,

మదరాసు నగరంలోని కాలేజీయం సోదాచేసిన పద్ధతి కాలజ్ఞమాన్యదగినంగా నున్నది. ఇట్టి అక్రమత్వానికి కారణ ప్రభుత్వంవారైనా తెలియుచుండుట అక్రమసంఘంగా ప్రకటించే నోటీసు బయటి యిచ్చి విద్యార్థులను ప్రజలను సంతృప్తిపరచుట ప్రభుత్వంవారి విధిగా యున్నది.

జాతీయస్థానంలో జేశ స్వాతంత్ర్యం కొరకై పోరాడుచేయుచున్న విద్యార్థులు పని చేయగల సదవకాశములు రాకపోవు. విద్యార్థులు తమశక్తి సామర్థ్యములను కూడదీసుకొని పోరాడుచుండ గోరెదను.

విభ్రాంతి కల్గించినది

మద్రాసురాష్ట్ర జాతీయవిద్యార్థిసంఘం వారి శాఖలు రాష్ట్రమంతటా నిషేధింపబడినవను వార్త మాకు విభ్రాంతికల్గించినది. జాతీయవిద్యార్థి సంఘాల ప్రజాస్వామ్యకలో రాజద్రోహకరమైనదిగాని, యుద్ధవ్యతిరేకమైనదిగాని ఏమియు లేదు. జాతీయభావ ప్రచారమే ఈ సంఘముయొక్క ప్రధానాశయము. ఈ సంఘము ఫాసిస్టు ప్రతిపక్షతను పలుమార్లు ప్రకటించినది. మా సంఘ నిషేధానికి ప్రభుత్వంవారు చేసే ఆరోపణ లేవియో బహిరంగంగా తెలుపవలసినదని మేము కోరుచున్నాము. రాష్ట్రమంతటి రాజకీయపక్షములన్నియు తమ విధేయతను మనవి ఈ నిషేధ శబ్దమై ఆందోళనచేయవలసినదిగా మేము కోరుచున్నాము.

మైనేని రామకోటయ్య,

కృష్ణాజిల్లా జాతీయయువజనసంఘం.

టి. హేమచంద్రభాస్కరరావు,

కృష్ణాజిల్లా జాతీయవిద్యార్థి సంఘము.

శ్రీ యస్. వి. రామమూర్తిగారు

తుంగభద్ర నీటిసంపకంగూర్చి మైసూరుదివానుతో సంప్రదింపు

బెంగుళూరు, జనవరి 24:—

మదరాసు గవర్నరు అయ్యవారు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు మదరాసుప్రభుత్వ చీఫ్ ఇంజనీరు (రా॥ బా॥ యస్. గోపాలరావు అయ్యంగారుతో కలసి మైసూరు దివాన్ శ్రీ యస్. మాధవరావుగారితో యీ వారం మధ్యాహ్నం కర్ణాటకలో తుంగభద్ర నీటిసంపకం గూర్చి సంప్రదించుటకు, కేవలం ప్రచారకర్తృత్వంతో చేయబడెడి అన్నియు యని మనింప ప్రార్థన.

అసలు మిల్లులో 850 మంది టాలీలు నున్నారు. ఇందు 30 మంది మాత్రమే వేతనపు హెచ్చింపు గురించి అడిగియుండిరి. ఇప్పటికి అనేకమందికి రెట్టికిరెట్టింపు హెచ్చువేతనము లివ్వబడుచున్నదనియు, ఇంకనూ హెచ్చించుట సాధ్యమగునియు, యజమానులు తెలిపియుండిరి. కొందరు మెకానిక్కులను తీసుకొనినగాని పనిలోకి రామని కొందరు కార్మికులనినమాట కూడ యథార్థముగాదు.

పొగాకు వ్యాపారుల సమావేశం

గుంటూరు, జనవరి 25:—

కేంద్ర వ్యవసాయ మార్కెటింగుశాఖ ఏర్పాటుచేసిన పొగాకు కర్తకసభ యీదినం ఉదయం 11 గంటలకు మార్కెటి కంపెనీవారి సంఘంలో ఛీఫ్ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగు సలహాదారుడు డా. నేతిగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను.

1937 సం॥నుండి ఆగ్ మార్కు తో పొగాకులో ఏర్పరచిన రకాల వ్యత్యాసము చేవిధముగా పనిచేయుచున్నదో యీ వ్యాపార విషయమున ఎట్టి కంట్రోలు అమలు పెట్టవచ్చునో అను విషయములు చర్చకు వచ్చెను. నిల్వగల వస్తువియా పొగాకు ఎగుమతిచేయుటగూర్చి కూడా సభ ఆలోచించెను. లేపుకూడా సమాలోచనలు జరుగును.

(స్వ. వి.)

బర్మాలో భారతీయుల ఆస్తుల పరిష్కారసమస్య

న్యూఢిల్లీ, జనవరి 24:—

బర్మాను తిరిగి జయించినవెనుదట అక్కడ భారతీయుల ఆస్తుల పరిష్కారము గూర్చి ఆలోచించుటకు ఫిబ్రవరి 9 వ తేదీన బర్మా ప్రభుత్వం ఒక సభను సమావేశ పరుస్తున్నట్లు తెలుస్తున్నది.

పుతుంబాక శ్రీరాములుగారు

వెనాలి, జనవరి 24:

శ్రీ పుతుంబాక శ్రీరాములుగారి పోలు ఫిబ్రవరి 4 వ తేదీవరకు మరల పొడిగించు వారములు పొడిగింపబడినది.

హోలిఫాక్సు ఉపన్యాసం

1-వ పేజీ తరువాయి

దేశము లన్నియు సంగ్రామములో చేరుటకే నిశ్చయించెను. కాని యిట్టి సంశయ మెప్పటికి వుండనేయుండును. అధినివేశములు స్వతంత్రదేశములు. తమకు యిష్టమైనమార్గము నవలంబింప గలిగియున్నవి. ఇట్టి యుద్ధములు ప్రారంభమైనప్పుడు తామ ప్రత్యేకముగా నుండవలెనా లేక దానిలో చేరవలెనాయను విషయమును నిర్ణయించుకొనవలసి యుండును. బ్రిటిషు సామ్రాజ్యము ప్రపంచశాంతికి లోబడుసంస్థయని ఒక్కసారిగా రెండుసార్లుగాదు అనేకసార్లు బుజువైనది. అది జేసినచో యిప్పుడు మనమే ఉద్యమము కలిపోగాడు చున్నామ వెట్టి అధియోగ్యతో నష్టమై యుండెడిది. కామను వెట్టువంటివి అన్నిదేశములు ఏదేశాంగవిధానమునందును, ఆర్థిక వ్యవహారములయందును, కాలోనియలు సమస్య, రాకపోకలు మున్నగు విషయములయందును ఒకే విధానము నవలంబించునట్లు చూచుటవసరము. ఇందుకుగాను యుద్ధసమయమున సన మవలంబించుచున్న ప్రణాళికలను, సమాలోచనలను విస్తరింపవలసి యుండును. ఇవను మనమొక ముఖ్యవిషయము జ్ఞాపకముంచుకొనవలెను. వెస్టుమినిస్టరు స్టాటూటు వివిధదేశముల స్వాతంత్ర్యమును గుర్తించి ప్రకటింపలేదు. వివిధదేశములు ఒంటరులవై నాధారపడి యుండవలెనని గూడ ప్రకటించెను. 20 వ శతాబ్దములో ఏ దేశము ప్రత్యేకముగా నుండజాలదని అది ప్రకటించెను.

బ్రిటను నాయకత్వము

యుద్ధానంతరము ఒక్క ఇంగ్లండు మాత్రము కాప్పదేశములకు అమెరికా, రష్యా, చైనాదేశములతో సమానభాగస్వామిగా నుండజాలదు. ఐరోపుటకో, బ్రిటను నాయకత్వము వహింప వలెనని పశ్చిమ ఐరోపా ఆశింపగలదు. ఇక ముందు బ్రిటను ప్రపంచవ్యవహారములలో తాను ధరింపగల భాగముంటె యొక్క పరిధులేమిటి నాయకత్వము వహింప వలసినచో యుద్ధములో తమ బలము కూర్చిన బలమే శాంతి సమయమున నూతన సంఘటనపరము. ముందు ప్రపంచశాంతి యేర్పడవలసినచో ఒక్క బ్రిటను మాత్రమేగాక, బ్రిటిషు సామ్రాజ్యమంతయు కలసి మిత్రమండలి కూటమిలో నాద్యకళాజ్ఞముగా నుండవలెను.

గుంటూరు జూటుమిల్లు సమ్మె

గుంటూరు, జనవరి 21:

జనవరి 19 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటితమైన జూటుమిల్లు కార్మికసంఘ కార్యదర్శి ప్రకటనమీద మిల్లుమేనేజరు గారు ఇలా వ్రాస్తున్నారు.

ఆ ప్రకటనయందలి అంశములలో అనేకము వాస్తవములు. మేనేజిమెంటువారు సమ్మెను కల్గించుటకు, కేవలం ప్రచారకర్తృత్వంతో చేయబడెడివే అనన్నియు యని మనింప ప్రార్థన.

అసలు మిల్లులో 850 మంది టాలీలు నున్నారు. ఇందు 30 మంది మాత్రమే వేతనపు హెచ్చింపు గురించి అడిగియుండిరి. ఇప్పటికి అనేకమందికి రెట్టికిరెట్టింపు హెచ్చువేతనము లివ్వబడుచున్నదనియు, ఇంకనూ హెచ్చించుట సాధ్యమగునియు, యజమానులు తెలిపియుండిరి. కొందరు మెకానిక్కులను తీసుకొనినగాని పనిలోకి రామని కొందరు కార్మికులనినమాట కూడ యథార్థముగాదు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, జనవరి 25:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు 72-0-0

,, ఆఖీసురకం 69-14-0 70-8-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌను గలది 1-కి చెక్కురకం 163-0-0

ఎక్సుపెల్లర్ సీల్సుటాక్సుతో సహా రూ. 170-0-0

టెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 18-12-9

బొంబాయి గవర్నమెంటు ట్రెజరీ బిల్లులు

మదరాసు, జనవరి 21:—

బొంబాయి గవర్నమెంటు మూడు నెలల ట్రెజరీబిల్లులు రు. 50 లక్షల రూపాయలకు టెండర్లు బొంబాయి, కలకత్తా, మద్రాసు పట్టణములలో తే 28-1-1944 బుధవారం ఉదయం 11 గంటల వరకు తీసికొనబడునని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియావారు ప్రకటించుచున్నారు. అంగీకరింపబడిన టెండరుదారులు తే 31-1-1944 సోమవారమునాడు డబ్బు చెల్లించి తమ బిల్లులను పైకొనవలెను. ఇతర వివరములు యథాపూర్వముగ నుండును.

వైల్వేడివిడెండు స్టాకుల విడుదల

కలకత్తా, జనవరి 22:—

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఈక్రింది ప్రకటన చేయుచున్నది:—

యుద్ధకాలమున విలువగల డాక్యుమెంట్లను పోస్టులలో పంపుటలో గల అసౌకర్యమును గమనించియు, ఇ. ఆంగ్ల, బి. ఇ. ఇ., బి. ఇ. అంగ్ల సి. ఇ. వైల్వేడివిడెండు 3½% వైల్వేడివెంచరు స్టాకులవిడుదల తేలికగా జరుగునట్లు చేయుటకును బ్యాంకు ఆఫ్ ఇంగ్లండు ఏజంట్లుగా రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా బొంబాయి, కలకత్తా ఆఫీసులందు తే 1-2-1944 నుండి తిరిగి తెరియవరదు వరకును పెమ్యూడు బ్యాంకులనుండిగాని, ఆమోదింపబడిన బ్రోకర్లనుండిగాని పైన తెల్పిన వైల్వే సెక్యూరిటీల రిజిస్టర్డు స్టాకులను సంబంధించిన డాక్యుమెంట్లను తీసికొని విడుదల పత్రములను వాటి స్వంతదారుల యొక్క లండన్ ఏజంట్లకు చెల్లించుటకై బ్యాంకు ఆఫ్ ఇంగ్లండుకు పంపెదరు. ఈ సెక్యూరిటీల విడుదలవిలువ చెల్లుబడిసందర్భమున ఏకారణముచే ఎట్టి ఆలస్యము జరిగినను అందు కెట్టి బాధ్యతయు రిజర్వుబ్యాంకు వహించదు. పూర్తి వివరములు రిజర్వుబ్యాంకు కలకత్తా, బొంబాయి ఆఫీసులనుంచి తెలుసుకొనవచ్చును. (అ. ప్రె.)

నాకో రబ్బరు వర్కు, కోయంబత్తూరు.

(వైల్వేలకు, యితర పరిశ్రమల సంస్థలకు, అన్నిరకముల రబ్బరు పరియు రెయిన్‌కోట్ సామానులు సరఫరా చేయువారు.)

లేడియేటర్ హోసులు-అన్ని సైజులు-హారక్ బబ్బులు, యింజక్షనుల & యెలక్ట్రికియల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, రెయినీకోట్, వైద్య సర్జికల్ ట్యూబింగులు, గ్యాస్కెటులు, అన్నివైజులు, అన్నిరకముల రెయిన్‌కోట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

వసంత కుసుమాకరము

మగువమేహము, రాచకురుపులు, జర్గసుమవ్యాధులు, జర్గనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 శుక్లము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

నేటి ఉత్తమ నాటికలు వెల 1-0-0

నాటికలఎంథాలజీ తెనుగులో ఇదే మొదటిది. అన్నిబుక్షాపులలోను దొరకును.

సంపాదకులు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు

తెనుగులో నేటివరకు వచ్చిన తొమ్మిదుమంది రచయితల ఉత్తమనాటికల సంపుటము.

వలయువారు, పబ్లిషర్సు, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిరి.



ఫ్యాన్సీ 777 వాషింగు సోపు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిం (Reduced) వారు, బొంబాయి 15. సేల్సుడిపో: 21 బేకర్‌స్ట్రీట్, ఎ.టి. మద్రాసు

'పి. ఎస్. జి.' మోటార్లు



అమర్చుకొని ఉత్పత్తి వ్యయములను తగ్గించుకొనుడు.

పి. ఎస్. జి. & సన్సు, చారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు.

Edited. Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.